

# అనుమానం

"నిహారేందు"

'రామూ! అది నవ్వా, ఏడుపా? ఏమీ తెలియడంలేదు' అంటూ కుర్చీ లాక్కున్నాడు ప్రసాద్.

'రెండూను. ఈ ఉత్తరం చూడు.' అంటూ అతనిముందు పారేశాను.

'ఇందులో నవ్వవలసిన అగత్యం? చనిపోయింది పాపం! ఆమె ఏమవుతుంది నీకు? ఎప్పుడూ, ఇలాంటివ్యక్తి ఉంటుందనికూడా చెప్పలేదే' అంటూ, ఆతృతగా ఎన్నో ప్రశ్నలు వేశాడు ప్రసాద్.

'నిన్ననే ఉత్తరం వ్రాశాను సరళకి. 'నీవు చనిపోవులే, ఎందుకు గాభరాపడతావు పిచ్చిపిల్లా' అంటూను. నా ఉత్తరం చూడకముందే గతించింది సరళ. నా ఉత్తరానికి నవ్వు-ఆమె పోయినందుకు విచారమూ! అన్నాను నిట్టూర్పులు విడుస్తూ.

కొంతసేపు ఎవరూ మాటాడలేదు.

'సరళ మీ స్నేహితురాలా ఏమిటి?' అంటూ ప్రశ్నించాడు ప్రసాద్.

'అవును' అన్నాను. నవ్వు ఆపుకోవాలని ప్రసాద్ ప్రయత్నించాడు. కాని అతనికళ్లు మెరుస్తున్నాయి. సిగరెట్‌పొగ నా మొఖం మీదకు వచ్చి వెక్కిరిస్తుంది.

'నవ్వవలసినపనిలేదు ప్రసాద్. స్నేహానికి, మగ ఆడ భేదం ఏముంది? పురుషుడూ పురుష స్నేహంగా ఉండవచ్చు. స్త్రీ మరొక స్త్రీతో సహవాసం చేయవచ్చు. అలాగే పురుషుడు స్త్రీతో స్నేహం చేసికోవచ్చు. కాని వారిద్దరికున్న స్నేహం. ఒకప్పుడు ప్రేమగా మారితే మారవచ్చు. మారకపోవచ్చు' అన్నాను సీరియస్‌గా.

'లెక్చర్ కట్టిపెట్టు, ఆవిడ విషయం ఏమిటో చెప్పు, నీకు కష్టంగా లేకుంటే, నీ సెంటిమెంటల్ ఫీలింగ్సును ఉద్రేకపఱచడం నా కిష్టంలేదు.' అంటూ సిగరెట్‌పాకెట్ అందించాడు ప్రసాద్. నేను మాటాడలేదు. ఇద్దరం సిగరెట్‌పొగను ఊదుతున్నాం. అర్థంలేని చూపులతో ఆపొగవంక చూస్తున్నాను. ఆ పొగలు ఒకొక్కసారి మెలికలు వేసుకొంటున్నాయి. ఒక్కసారి విడిపోతున్నాయి. ఒకదానివెంట ఇంకొకటి పరుగెత్తుతున్నాయి. ఆ పొగలలో ఎన్నో సంవత్సరాలగాథలు గిర్రున తిరిగిపోయి

నయ్. కొంతసేపటికి చైతన్యం వచ్చింది. నేనే ప్రారంభించాను సరళ జీవితచరిత్రను.

* * *

'రాజకీయ వాతావరణం బాగాలేని రోజులు. నేనూ ఒక కుట్రకేసులో చిక్కొన్నాను. నాల్గేండ్లశిక్ష పూర్తి అయాక ఎక్కడ ఉండటమా అని సమస్య వచ్చింది. నా అన్న వాళ్లు ఎవరూ లేరు. కొంచెం దూరంగా ఉన్న వాళ్లు ఈ పోలీసుల హడావిడి చూచి బెదరే వాళ్లు. చివరకు మద్రాసులో నే మకాం వేయ దలచాను. హోటల్ భోజనమూ, వంటరికాపురం నచ్చలేదు. రాజకీయంగా స్నేహితులైనా ఉంటారా అంటే నన్నుచూచి బెదరుకొనే వాళ్లు. అలాగే అవస్థపడుతూ కాలక్షేపం చేస్తున్నాను.

ఒకరోజున మా లాయర్ కలిసాడు. విషయం అడిగాడు. ఉన్నగొడవ చెప్పాను. తన ఇంట్లో ఉండమన్నాడు. ఊరికే ఉండటం నా కిష్టంలేదు. నా ఖర్చులన్నీ ఆయన్ని తీసుకోమన్నాను. ఆయన అంగీకరించలేదు. నా మొండిపట్టుదలమీద డబ్బుతీసుకొంటానికి అంగీకరించాడు. ఆయన మా కేసులో డిఫెండ్ చేశాడు. ఆయన పేరు నీలకంఠం.

నీలకంఠం భార్యే సరళ. సరళ చదువుకొన్నది. స్వతంత్రం కలది. అట్టే అందంగా ఉండకపోయినా ఆకర్షణీయంగానే ఉంటుంది. నీలకంఠమే నన్ను పరిచయంచేశాడు సరళకి.

మొదటిరోజుల్లో భోజనానికీ నిద్రకీతప్పితే వాళ్లింటికి వెళ్లేవాణ్ణికాదు. టౌన్‌లో అలాఅలా కాలం గడిపివచ్చేవాణ్ణి. సత్యాగ్రహ ఉద్యమాలు విఫలం అవడంవల్ల కలిగిన నిస్పృహలో, నాకు రాజకీయకార్యకలాపాలుకూడా ఏమీ ఉండేవికావు. నీలకంఠం ఇంట్లో ఉండటంవల్ల శుచిఅయిన భోజనంకంటె మార్పు గనపడలేదు.

కాని కాలంగడిచినకొద్దీ సరళతో స్నేహం వృద్ధిఅయింది. సరళ చాలా మంచిదికూడాను.

ప్రసాద్ నవ్వాడు. 'అవును. చచ్చినవాళ్లందరూ మంచివాళ్లే.' అన్నాడు.

ఒకేసారి భోజనం చేయడం, టీ తీసుకోవడం, పిల్లలతో గలసి సినిమాకు వెళ్లడం ఇలా కాలం గడిచిపోయేది. రాజకీయాలతో పగిలిపోయిన నా బుర్రకి, ఆమె స్నేహం కొంచెం రిలీఫ్ ఇచ్చేది.

* * *

ఒకరోజున సాయంత్రం సరళా నేను కూర్చుని ఉన్నాం. పిల్లలెక్కడో ఆడుకుంటున్నారు. కిటికీలలోంచి మెల్లగా వీస్తుంది గాలి. సరళ తలలోని మల్లెపూలని, మాముందుకప్పులలోని టీనితాకి దొంగలా పారిపోతున్నది మందవాయువు. అస్తమించే సూర్యుడు తన కిరణాలతో ఆఖరు 'సలాం' కొడుతున్నాడు. సరళ నా పరధ్యానాన్ని భంగపఱచింది.

'రామూ! నీలకంఠం ఊరికే అనుమానిస్తున్నాడు మనల్ని. అతనిమనస్సులో అంధకారంలా ప్రవేశించింది అనుమానం. దానితో విసుక్కోనడం, చిలిపికయ్యాలు పెట్టుకోవడం ప్రారంభించాడు' అని అన్నది సరళ.

నాకు నవ్వువచ్చింది. నిజంగా సరళతో నాకు స్నేహమే కాని, కామసంబంధమైన దేమీలేదు. ఆవిడతో మాటాడ్డడం – ప్రొద్దుపుచ్చడం నా కేదో హాయిగూర్చినా, అంతకు మించి నేనేమీ చేయలేదు. చేయాలని కోర్కె పుట్టలేదు.

'ఇవాళ అతన్ని ఏడ్పిస్తాను. అప్పుడైనా బుద్ధివస్తుం దేమో' అన్నది సరళ. నేను బిగ్గర

గా నవ్వాను. సరళా నవ్వుతున్నది. ఇల్లంతా ఎగిరిపోయేటట్లున్నది.

ఇంతలోనే నీలకంఠం వచ్చాడు. మా నవ్వు విన్నాడు. అసలే అనుమానిస్తున్నాడు. ఈ నవ్వు. అతనికి తనపైనే కోపంవచ్చింది. తనలో సరళను సౌఖ్యపెట్టే రూపం లేదనుకొన్నాడు. ఏ నవ్వుచూచి, కోట్లుకష్టాలన్ని మఱచిపోయే వాడో, అదేనవ్వు బాణంలా గుచ్చుకొంది. అత నికి ప్రపంచం అంతా శత్రువులాగా కన్పించింది. నా రాజకీయసిద్ధాంతాలమీద – నా స్వార్థత్యా గంమీద ఉండే భక్తిఅంతా దూరమయింది.

నీలకంఠం వేరేగదిలో కుర్చీలో కూలబడ్డా డు, 'సరళా' అని కేక వేశాడు.

'ఆఁ. ఇలా రండి. టీ త్రాగుదురుకాని,' అన్నది సరళ.

'నా కక్కరలేదు. ఇలా రా!' అన్నాడు.

'ఉండండి. రాముతో మాటాడుతున్నాను. వస్తా' అని జవాబిచ్చింది. నీలకంఠం మాటాడ లేదు.

మేము మాటాడుకొంటానికి విషయమే లేదు. నీలకంఠానికి బుద్ధివస్తుందని, అతన్ని ఉడి కించాలని మేం మాటాడ మొదలుపెట్టాం. అత నికి పెద్దగా వినబడేటట్లు నవ్వేవాళ్ళం.

నీలకంఠం తలలో తుపాను రేగింది. అక్కడ నిలవలేకపోయాడు. ఎక్కడకో పోయాడు.

* * *

సరళ ఒకరోజున చెప్పింది, 'ఇక లాభంలే దు. అతనిమనస్సు తిరగలేదు. పైగా మరింత అనుమానపడ్డాడు. అనుమానంతో అవమానం తెచ్చుకొన్నాడు. ఊరికే తననో పురుగులా చూస్తున్నారని భావించాడు. ఆ రోజు నాతో పోట్లాడాడు. 'నీవు రాముని ప్రేమిస్తున్నావు' అని అన్నాడు నీలకంఠం. నేను కోపంతో మం డిపోయి, 'నీకంటె రాము ఎన్నోరెట్లు మంచి వాడు' అని అన్నాను. కాని తర్వాత పశ్చా త్తాపబడ్డాను, అని అన్నది దీనంగా. 'నే నిక ఈ ఇంట్లో ఉండను' అని అన్నాను. సరళ నీల కంఠంవైఖరి చూచి మాటాడలేదు. నీలకంఠం తో వెళ్లిపోతున్నానని చెప్పినా అతడేమన లేదు.

నే నక్కడ భోజనం నిద్ర మానివేసినా అ సలు వెళ్ళడంమానివేయలేదు. ఎప్పుడైనా వెళ్ళి టీ త్రాగుతూ ఉండేవాణ్ణి. ఒకరోజున మధ్యా హ్నం వెళ్లాను. ఇద్దరు పిల్లలూ చుట్టేశారు. 'మేం అన్నం తినబోతున్నాం నీవుకూడరావూ?' అన్నారు. సరళ నవ్వుతూ 'మీనాన్న కోప్పడ తారు,'అంది. 'నాన్నతో మేం చెప్తాం లే. రా. భోజనం చేద్దువుగాని' అన్నారు పిల్లలు. పాపం వాళ్ళకేం తెలుస్తుంది. 'నాకు జ్వరంగా ఉంది. భోంచెయ్యను' అన్నాను. మాటాడకుండా పిల్ల లు వెళ్లిపోయారు. నేనూ లేచాను వెళ్లడానికి.

సరళ డ్రైవర్‌ను పిలచింది. నన్ను మా గది వద్ద దించిరమ్మని చెప్పింది. ఇంతలోనే నీలకం ఠం వచ్చాడు. డ్రైవర్‌ను పిలచాడు. తనకు కారు కావాలన్నాడు.

డ్రైవర్ రిత్తబోయాడు. సరళవద్దకుపోయి చెప్పాడు. నేనూ చిన్నపోయాను. ఆ అవమా నానికి సరళ చాలా నొచ్చుకుంది. కండ్లవెంబడి నీళ్ళు కారుస్తూ లోపలకి పోయింది. నే నొక రిక్షా ఎక్కిపోయాను. నీలకంఠం ఒక పెద్దవీరు డులాగా చూస్తూ నిలబడ్డాడు.

* * *

ఆనాటినుండి నీలకంఠం గడపలో కాలుపెట్ట లేదు. సరళ ఒక ఉదయం అకస్మాత్తుగా నాగ దిలోకి వచ్చింది. నీలకంఠం తనను చావ బాదా డని చెప్పింది.అనుమానం ఎంతయినా చేస్తుంది.

అతనికి ప్రపంచం అంతా శత్రువులుగానే కన్పడతారు. సరళ చేసే ప్రతిపనీ అతనికి అనుమానమే కల్గించుతుంది. నీలకంఠం స్నేహితుడు ఒక ముసలిడాక్టర్, సరళకు డ్రైవింగ్ నేర్పుతున్నాడు. చివరకి డాక్టర్ మీదకూడా అనుమానం. ఆ రాత్రి సరళతో పోట్లాడి కొట్టాడు.

సరళ భోరుమని ఏడ్చింది. తనని బెజవాడ పంపించమన్నది. నేను ఓదార్చాను. మళ్లా నీలకంఠం ఇంటికి వెళ్లమని చెప్పాను. కాని విన లేదు. నాతో తిరగాలని చెప్పింది. ఆ రోజు అంతా పట్టణం త్రిప్పాను. ఆమె మనస్సు కొంచెం శాంతపడ్డాక, ఇంటికిపొమ్మని సలహా ఇచ్చాను. పోయింది.

ఆ మరుసటిదినమే నన్ను అరస్టుచేశారు. ఈ సారి నీలకంఠం డిఫెండు చేయలేదు. అయిదు సంవత్సరాల శిక్షను గురి అయ్యాను. నేను విడుదల అయి వచ్చేసరికి సరళ లేదు. సరళ నీలకంఠాన్ని విడిచిపెట్టింది. డైవోర్సు ఇచ్చింది. మెంగళూరులో ఉపాధ్యాయినిగా ఉండి జీవితం గడుపుకొంటుండేది.

ఇదంతా తాతలనాటి కథ అన్నమాట' అన్నాడు ప్రసాద్.


'అవును. మొన్నీమధ్యనే ఆమె ఒక ఉత్తరం వ్రాసింది. చాలా కష్టాలుపడవలసి వచ్చిందట. ఉద్యోగం పోవడం, ఆరోగ్యం చెడిపోవడం, చాలా నిరుత్సాహపడింది. ఆమెకు నిన్ననే నీవు చనిపోవులే అంటూ ఉత్తరం వ్రాశాను. కాని చూడకముందే చనిపోయింది' అన్నాను నిట్టూర్పువిడుస్తూ.

'పాపం – సరళ చనిపోయింది. నీలకంఠం ఉత్తి అనుమానపు వెధవ!' అంటూ ఓదార్పు జూచాడు ప్రసాద్.


స్త్రీ పురుషులను ఆనందముతో తనివి తీర్చుట కివియే

భూమండలములో మదించిన స్త్రీల గర్వభంగ మొనర్చుటకు

12 ఏండ్లనుండి ఋషిపుంగవునిచే కనిపెట్టబడి ప్రఖ్యాతిగన్నవి




ఇందు రసవిషాదులు చేర్చక కస్తూరి బంగారు హిమాలయ పర్వత వనమూలికలతో గొప్ప యోగీశ్వరులవద్ద గ్రహించి ముసలితనము లోకములో లేకుండజేయుటకు వీర్యపుష్టి [illegible] శక్తి కలిగించుటకు సంతానప్రాప్తి లేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగ రాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి. సందేహించక వాడితీరుడు, లేదా విచారించిన లాభమున్నదా? గుణములేనిచో డబ్బు వాపసుచేతుము; అరగంటలో వీర్యమును రాయివలెచేసి రమించుటకు వుల్లాసము కలిగించి పురుషావయవములు లావు, పొడవు, కలిగించి దృఢమై యెంతటి మదాంధులయినను వశ్యమై చేతులు జోడించి నమస్కరించునట్లు చేయుటలో పేరుపొందినది. వెలగల మందులయినను గవ్వకయిన పనికిరావు.

చూచెదకేల? కార్డు వ్రాయుడు. 30 మాత్రలు శాంపిల్సు రూ. 3-0-0.

బైరాగి చిటికి 60 మాత్రలు 5-0-0 క్యాటలాగు ఉచితం.

**Apply to:—Dr. A. S. MURTHY, Chicacole.**